క్లుప్తంగా

దస్తగిరిపల్లిలో ఆధార్ నమోదు



ఆధార్ నమోదు చేస్తున్న నిర్వాహకులు

పెద్దపల్లిరూరల్: ఆధార్‌కార్డు నమోదు, అప్‌డేట్ కోసం ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ పంచాయతీ పరిధిలోని దస్తగిరిపల్లిలో శుక్రవారం ఆధార్‌కార్డు నమోదు కేంద్రంలో పరిసర గ్రామాల ప్రజలు సేవలను పొందారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు చేయించాలనే ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలలో ఈ ఆధార్ సేవలు అందిస్తున్నట్లు డీఆర్‌డీవో శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన క్రమంలో పౌరులకు సేవలందిస్తున్నారని వారు పేర్కొన్నారు.

5న కొలనూర్ సమ్మక్క జాతర వేలం

ఓదెల: మండలంలోని కొలనూర్ సమ్మక్క జాతర వేలం 5న సోమవారం ఉదయం 11 గంటలకు వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు జాతర చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు, బెల్లం, పుట్నాలు, ప్యాలాలు విక్రయించటానికి వ్యాపారులు వేలంలో పాల్గొనాలని చైర్మన్ సూచించారు.

డీపీవోకు సమ్మె నోటీసు అందజేత



నోటీసు అందిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళికి సమ్మె నోటీసు అందించారు. శుక్రవారం డీపీవో ఆఫీసులో పత్రం అందించారు. పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమ్మెకాలపు వేతనాలను చెల్లించేలా నాయకులు ప్రోత్సహించాలన్నారు. నాయకులు ఎండీ ఖాజా, సీఐటీయూ నాయకులు ఖాజా, కుమారస్వామి, అశోక్, నరేశ్, లక్ష్మణ్, లచ్చయ్య, దేవేందర్, శ్రీనివాస్, ముస్తఫా, పర్శరాములు, రాజయ్య, చంద్రయ్య, ప్రేంకుమార్ ఉన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



కళాకారుల ప్రదర్శన

జూలపల్లి: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని కాచాపూర్‌లో శుక్రవారం జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు స్నేహలత, శంకర్‌గౌడ్, వెంకటస్వామి, సరిత, స్పందన, స్వప్న, శ్వేత, రవీందర్ పాల్గొన్నారు.

శివాలయం ట్రస్ట్ కోసం దరఖాస్తుల స్వీకరణ

సుల్తానాబాద్: పట్టణంలో ఉన్న శివాలయానికి ట్రస్ట్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ట్రస్ట్ కోసం ఐదుగురు సభ్యులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని, ప్రకటన వెలువడిన దగ్గర నుంచి 20రోజుల్లోపు దరఖాస్తులు ఎండోమెంట్ కరీంనగర్, వరంగల్ కార్యాలయంలో చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు ఎంపీడీవో, తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయంతో పాటు ఎండోమెంట్ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివరాలకు ఎండోమెంట్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

హక్కుల గురించి తెలుసుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: బాలల చట్టాలు, హక్కుల గురించి బాలికలు తెలుసుకోవాలని సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, సుచరిత, సఖి కేంద్రం స్వప్న అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం బాలికల రక్షణ, చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. హెచ్ఎం కవిత ఉన్నారు.

ప్రత్యేక పాలన షురూ

- బాధ్యతలు చేపట్టిన అధికారులు

ఓదెల/పాలకుర్తి/కమాన్‌పూర్/రామగుండం/జూలపల్లి/ఎలిగేడు/మంథని: ఆయా మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఓదెల మండలం కొలనూర్ పంచాయతీ అధికారిగా వెటర్నరీ డాక్టర్ మానికతో పాటు 22 గ్రామాల్లో అధికారులు బాధ్యతలు చేపట్టారు. పాలకుర్తి మండల పరిధిలోని 20 గ్రామాల్లో అధికారులు బాధ్యతలు చేపట్టగా గ్రామస్తులు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కమాన్‌పూర్ మండల కేంద్రం అధికారిగా తహసీల్దార్ మోహన్‌రెడ్డి, అంతర్గాం మండలం ముర్మూర్ అధికారిగా తహసీల్దార్ పనకంటి రామ్మోహన్‌రావు, జూలపల్లి మండలం బాలరాజుపల్లె అధికారిగా ఏవో ప్రత్యూష, ఎలిగేడు మండలం బుర్హాన్‌మియాపేట అధికారిగా ఆర్ఐ రజిత, ఆయా గ్రామాల్లో అధికారులు బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో శుక్రవారం నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. మంథని డివిజన్‌లోని ఆయా గ్రామాలకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు.



పాలకుర్తి: ప్రత్యేకాధికారి విజయకు స్వాగతం



మంథని మండలం ఎక్లాస్‌పూర్‌లో..

పదవీకాలం ముగిసిన పాలకవర్గాలకు సన్మానం



పెద్దపల్లిరూరల్: పెద్దకల్వలలో..



కాల్వశ్రీరాంపూర్: సర్పంచులకు వీడ్కోలు



ఎలిగేడు: లాలపల్లిలో..



ధర్మారం: సన్మానిస్తున్న ఎంపీటీసీ, గ్రామస్తులు



రామగిరి: సన్మానిస్తున్న గ్రామస్తులు



యైటింక్లయిన్‌కాలనీ: సర్పంచ్ లావణ్యకు సన్మానం

పెద్దపల్లిరూరల్: పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి ఐదేళ్లకాలం పాటు ప్రజలకు సేవలందించిన సర్పంచ్ సహా పాలకమండలి సభ్యులకు ప్రజలు, గ్రామపెద్దలు సత్కరించారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు మాజీ సర్పంచ్ కారెంగుల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ సంతోష్‌ను సత్కరించారు. అలాగే అందుగులపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారె శారద, మాజీ ఉపసర్పంచ్ తలారి స్వప్నను సన్మానించారు. ఎంపీటీసీ రుక్కమ్మ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

కాల్వశ్రీరాంపూర్: గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీపీ నూనేటి సంపత్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పదవీకాలం ముగిసిన వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులకు ఎంపీపీ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహన్‌రావు, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ జాహెద్ పాషా, ఇప్పలపల్లె మాజీ సర్పంచు సంగీత, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో మంజుల, సూపరింటెండెంట్ సురేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రచ్చపల్లి సర్పంచుకు సన్మానం

ధర్మారం: మండలంలోని రచ్చపల్లి మాజీ సర్పంచు మోర సుధాకర్‌ను శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీతో పాటు గ్రామ ప్రజలు సన్మానించారు. ఎంపీటీసీ బెల్లాల రోజారాణి, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, వార్డు సభ్యులు, కార్యదర్శి సతీశ్, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశావర్కర్ అంగన్‌వాడీ రచన, లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శుక్రవారం లాలపల్లి జీపీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. మాజీ సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ, మాజీ ఉపసర్పంచ్ పెద్ది సూరవ్వ, ఎంపీవో అనిల్‌రెడ్డి, లాలపల్లి ప్రత్యేక అధికారి ఏవో ఉమాపతి, కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు కొప్పెర తిరుమల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పెద్ది కుమార్, పెద్ది కొమురయ్య, సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని నాగెపల్లి, రత్నాపూర్ మాజీ సర్పంచ్‌లు కొండవేన ఓదెలు, పల్లె ప్రతిమకు శుక్రవారం గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల మాజీ సర్పంచ్ లావణ్యను పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి సన్మానించారు. ఆమె గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.

కుష్ఠు నియంత్రణపై అవగాహన



ఎలిగేడు: అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కుష్ఠు నియంత్రణపై మండల వైద్యాధికారి నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సీహెచ్‌వో విజయేందర్‌రాజు, హెచ్ఈ రాజేశ్వరిదేవి, సూపర్‌వైజర్ నాగమణి, ధూళికట్ట హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ డాక్టర్ శ్రావణి, ఏఎన్ఎం దేవేంద్ర, హెచ్ఎం సదయ్య పాల్గొన్నారు.

ధర్మారం: కుష్ఠు నియంత్రణలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మేడారం పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మిత, డీపీఎంవో ప్రకాశ్‌రావు అవగాహన కల్పించారు.

సమ్మక్క-సారలమ్మకు మొక్కులు

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద నాయకులు శుక్రవారం మొక్కులు సమర్పించారు. తహసీల్దార్ యాకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షు మూల ప్రేంసాగర్‌రెడ్డి, జిల్లా నాయకులు చీకట్ల మొండయ్య, చింతిరెడ్డి విజేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్ మొక్కులు సమర్పించారు. చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి, వైస్‌చైర్మన్ కొల్లూరి రాంచంద్రం, పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ పర్శ రమేశ్, మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్, బొంగోని రాజయ్యగౌడ్, కుంచం మల్లయ్య, నాయకులు సామ మోహన్‌కుమార్, దొడ్డె స్వామి, మడుపు అంజయ్య పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



సూచనలు చేస్తున్న ఏవో ప్రత్యూష

జూలపల్లి: వరిలో వచ్చే తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష సూచించారు. మండలంలోని కుమ్మరికుంటలో శుక్రవారం వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఏఈవో శ్రీవాణి, రైతులు ఆశాడపు కొమురయ్య, మ్యాకల కనుకయ్య, కొంకటి కళ, అజయ్ ఉన్నారు.

'ఖని'లో బూట్‌కట్ బాలరాజు సంబరాలు

గోదావరిఖనిటౌన్: సింగరేణి వాస్తవ్యుడు, బిగ్‌బాస్ ఫేం సోహైల్ నటించిన చిత్రం బూట్‌కట్ బాలరాజు శుక్రవారం స్థానిక రాజేశ్ థియేటర్‌లో విడుదలైంది. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి, డప్పు చప్పుళ్లతో సంబరాలు జరుపుకున్నారు. చిత్రానికి మాటల రచయితగా సింగరేణి కార్మికుడు దుబాసి రాకేశ్ నేత వ్యవహరించారు. కార్యక్రమంలో దయానంద్‌గాంధీ, దామెర శంకర్, విజయ్, అశోక్, శంకర్, కరుణా సాగర్ పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి

రామగిరి: మండలంలోని బేగంపేటలో బెల్ట్ షాపులను తొలగించాలని శుక్రవారం మంథని అబ్కారీశాఖ అధికారులకు గ్రామస్తుడు దాసరి శివ ఫిర్యాదు చేశారు. బెల్ట్‌షాపుల నిర్వహణపై పాఠశాలకు వచ్చే విద్యార్థులకు, ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను మూసివేయాలని కోరారు.

నిర్మాణం పూర్తికాని భవనాల్లో విద్యాబోధన

- విద్యాశాఖ అధికారులకు డీవైఎఫ్ఐ ఫిర్యాదు



వినతిపత్రం అందిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల నిర్మాణం పూర్తికాని భవనంలో తరగతులు నిర్వహిస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కొంటు సాగర్‌తో పాటు నాయకులు శుక్రవారం విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్టీపీసీ కృష్ణానగర్ ప్రాంతంలో నిర్మాణం పూర్తికాని భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్కూల్ యాజమాన్యంపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల (సీసీఓ) క్రాంతి కుమార్‌కు వినతిపత్రం అందించినట్లు ఆయన జరిగిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో మాయ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే తగు చర్యలు తీసుకొని వాటి అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సత్వర చర్యలు తీసుకోని క్రమంలో స్కూలు యాజమాన్యంపై, సంబంధిత అధికారులపై ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ డీఈ విచారణ

రామగిరి: నాగెపల్లి గ్రామంలో ప్రోటోకాల్ ఉల్లంఘించారని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీకి ఎంపీపీ ఆరెల్లి దేవక్క ఫిర్యాదు చేసిన విషయం విదితమే. కాగా శుక్రవారం పంచాయతీరాజ్ డీఈ జనార్దన విచారణ నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీని విచారించి వివరాలు తెలుసుకున్నారు. ఇట్టి విషయంపై డీఈని వివరణ కోరగా నాగెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై విచారణ పూర్తయిందని, నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఇంద్రవెల్లి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. రెండురోజులుగా అక్కడే ఉండి మంత్రితో పాటు సభ ఏర్పాట్లను పరిశీలించారు.

317 జీవోను వెంటనే రద్దు చేయాలి

ఓదెల: ప్రభుత్వం జీవో 317ను వెంటనే రద్దు చేయాలని డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి సురేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ఓదెల హైస్కూల్‌లో తహసీల్దార్ యాకన్న, ఎంఈవో ఆరెపల్లి రాజన్న ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది ఉపాధ్యాయులు 317 జీవోతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ అమృత కిషోర్, మండల బాధ్యులు రమేశ్, కిరణ్, సీహెచ్ చంద్రమౌళి, రమేశ్, సుమన్, రామకృష్ణ, రాములు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి సభకు తరలిన నాయకులు

ఓదెల: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు మండలం హరిపురంలోని నుంచి కాంగ్రెస్ నాయకులు అమ్ముల బిక్షపతి ఆధ్వర్యంలో 20మంది శుక్రవారం తరలివెళ్లారు. సీఎం సభకు ఇన్‌చార్జిగా వ్యవహరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు నాయకత్వంలో ఇంద్రవెల్లి సభకు తరలివెళ్లినట్లు నాయకులు బిక్షపతి తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



హాజరైన విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: నగరంలోని చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం సైబర్ క్రైం నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు సైబర్ క్రైం సీఐ జె.కృష్ణమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరాల రకాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల నియంత్రణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేక అధికారులను నియమించిందని తెలిపారు. ఎవరైనా సైబర్ క్రైం బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ లాంటి నంబర్లు, వ్యక్తిగత డాటా అడిగితే ఎట్టి పరిస్థితిలో చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యాకాంతం, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశ్, కుమార్, సతీశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన బి.కృతజ్ఞ, బి.పుష్పలత రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని ఆర్నాల్డ్స్ హైస్కూల్‌లో ఈనెల 3, 4వ తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

జాతరకు ఏర్పాట్లు



పనులను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ

సుల్తానాబాద్‌రూరల్: మినీ మేడారంగా ప్రసిద్ధి చెందిన నీరుకుల్ల-వేగురుపల్లి గ్రామాల మధ్య ఉన్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతి జాతరకు మూడు లక్షలకు పైగానే భక్తులు వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీటి కోసం శాశ్వతంగా ఉండేందుకు మంచినీటి బావి తవ్వించినట్లు తెలిపారు. అలాగే భక్తులు బస చేసేందుకు 20ఎకరాలను రైతుల వద్ద నుంచి తీసుకొని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ సర్పంచ్ విజేందర్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు సత్యనారాయణ, దామోదర్, బండ రాజు ఉన్నారు.

విద్యార్థిని పాఠశాలలో చేర్పించిన ప్రత్యేక అధికారి



విద్యార్థిని స్కూల్‌కు తీసుకెళ్తున్న ఎంపీడీవో

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నిఖిత కొద్దిరోజులుగా తరగతులకు హాజరు కావడం లేదు. దీంతో శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీటీసీ ఇరుగురాల సావిత్రమ్మ, హెచ్ఎం సదయ్య, టీచర్లు శ్రీశైలం, సాధన, జ్యోతి విద్యార్థిని నిఖిత ఇంటికి వెళ్లారు. పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలు, ఇబ్బందులను తెలుసుకుని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. విద్య గురించి వివరించి, ఒప్పించారు. నిఖితను పాఠశాలలో చేర్పించారు.

అయోధ్య రవీందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: గడిచిన మూడు దశాబ్దాల కాలంగా అనేక ధార్మిక కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్న వీహెచ్‌పీ నేత అయోధ్య రవీందర్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పెద్దపల్లి పార్లమెంట్ స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. హిందూ, ధార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న రవీందర్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ పూర్తి మద్దతు ప్రకటిస్తామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల నుంచి వివిధ కుల సంఘాల నాయకులు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, వాణిజ్య, వ్యాపార వర్గాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ దినోత్సవం



రామగుండం: పని స్థలంలో సంబరాలు

రామగుండం: గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీలకు పని కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకానికి గురువారం నాటికి 18 ఏళ్లు నిండాయి. ఆకెనపల్లి గ్రామ ప్రత్యేకాధికారి మామిడాల కరుణాకర్ ఉపాధిహామీ కూలీల సమక్షంలో పని స్థలంలోనే కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

కమాన్‌పూర్: మండలంలోని గుండారంలో ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం నిర్వహించారు. కూలీలతో ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీవో లావణ్య, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలువాక సతీశ్‌తో పాటు ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ సందర్శనలో మదర్ థెరిసా విద్యార్థులు



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు శుక్రవారం ఇన్ఫోసిస్ కంపెనీని సందర్శించారు. టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ నవీన్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏవో పవన్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెచ్‌వోడీలు బూర్ల శ్రీనివాస్, రమేశ్, వంశీరాజ్, నిఖిత తదితరులు ఉన్నారు.

విద్యారత్న అవార్డుకు వెంకటమాధవరావు ఎంపిక



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామంలో శాతవాహన విద్యాసంస్థలు నడుపుతున్న రెడ్డికాలనీకి చెందిన శ్రీపురం వెంకట మాధవరావు ఔట్ స్టాండింగ్ విద్యారత్న అవార్డుకు ఎంపికయ్యారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ(జేసీఐ) అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు చేస్తున్న వారికి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఔట్ స్టాండింగ్ విద్యారత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు మంచిర్యాల జిల్లా అవార్డు కోఆర్డినేటర్ భూపెల్లి జ్యోతి శుక్రవారం తెలిపారు.